


# సుందరి కనబడటం లేదు

**Author:** Priya Kuriyan
**Illustrator:** Priya Kuriyan
**Translator:** Aruna Chandaraju

PRATHAM BOOKS

చదువుట దశ 3



సుందరి ఒక రాత్రి కనబడకుండా పోయింది. ఆ మరునాడు
ఎరుమన్నూరు పోలీస్ స్టేషన్‌లో పెద్ద పెద్ద నవ్వులు వినిపించాయి.



**హ, హ హ, హో హో!**

"ఒక గేదెకి సుందరి అని ఎవరు పేరు పెడతారు?!" ఇన్‌స్పెక్టర్ గోపి పగలబడి నవ్వాడు.






ఈ పరిస్థితి కేవలం ఇద్దరికే హాస్యాస్పదంగా అనిపించలేదు.

ఒకరు తెస్సమ్మ. ఈమెకు తన ప్రియమైన గేదె సుందరి కనబడకుండా పోయింది. ఇంకొకరు జింసీ జోస్. ఈమె ఎరుమన్నూరు పోలీస్ స్టేషన్‌లో కొత్తగా చేరిన కానిస్టేబుల్.

ఆమె వెంటనే పనిలోకి దిగింది.



“సరే, నాకు సుందరి గురించి చెప్పండి,” అడిగింది జింసీ.
“ముందుగా ఒకటి చెప్పాలి. అది చాలా అందంగా ఉంటుంది,” తెస్సమ్మ జవాబు ఇచ్చింది.



**బీప్, బీప్.**



"నిజంగా! రోడ్డు మీద వచ్చే పోయే వాహనాలను నిలిచిపోయేలా చేస్తుంది."

"ఉదయం, పాలు పితుకుతూ ఉండగా రేడియోలో పాశ్చాత్య సంగీతమే వినాలని పట్టు పడుతుంది."





"అది గడ్డి మేస్తూ ఉండగా బాలీవుడ్ పాటలు వినవలసిందే."

“బురదలో దొర్లుతున్నప్పుడు (అది దాని సౌందర్య ప్రక్రియ) మళయాళం ప్రేమ పాటలను వినడం ఇష్టపడుతుంది.”





“రాత్రి సున్నితమైన జంత్రవాద్య రాగాలు వింటూ నిద్రపోతుంది.”

‘ఆహా, సంగీతంలో ఎంత మంచి అభిరుచి,’ అనుకుంది జింసీ.



ఊరంతా తిరిగి, ఎవరైనా సుందరిని చూశారేమో
అడుగుదామని జింసి నిర్ణయించుకుంది.

తొమ్మచన్ ఎదురయ్యాడు.
కానీ అతను సుందరిని చూడలేదు.

“క్షమించండి. నాకు సుందరి పేరు గల ఏ గేదె తెలియదు. నిజం చెప్పాలంటే నాకు ఏ గేదెలు నచ్చవు. నాకు నా ఆవు చందనకుట్టి అంటేనే ఇష్టం. ఇది ఆ గేదెల లాగా బురదలో దొర్లదు.”



ఆ తరువాత ఊరి చెరువు నుండి తిరిగి వస్తున్న
అక్కాచెల్లెళ్లు రమణి, సావిత్రిలను కలిసింది.
వాళ్లు కూడా సుందరిని చూడలేదు.





"మెడకు తాడు లేకుండా సుందరిని బయటకు వదలొద్దని
తెస్సమ్మకు వందసార్లు చెప్పాను," అంది రమణి. "ఒక కర్రతో
నాలుగు దెబ్బలేస్తే ఏం పోయింది? కానీ అలా కాదు. సుందరి
చర్మం చాలా సున్నితం అనుకుంటుంది కాబోలు తెస్సమ్మ.
హుహ్. అయినా ఆ పనికిరాని గేదెను ఎవరు దొంగిలిస్తారు?"

"హీ హీ! అది ఒక అందమైన ఆవు అయి ఉంటే నేనే
దొంగలించేదాన్ని!" అంటూ నవ్వింది సావిత్రి.

ఇంకొంచెం ముందుకి వెళితే జింసీకి ఒక మనిషి కనిపించాడు. లారీని మరమ్మతు చేసుకుంటూ అతను పెద్ద చప్పుడు చేస్తున్నాడు. అతని లారి నుండి పెద్దగా సంగీతం వినిపిస్తోంది.

“హలో. ఇక్కడ ఒక అందమైన, నల్లటి గేదె తిరుగుతుండడం చూశారా?”





"నన్నెందుకు అడుగుతున్నారు? నేను ఇక్కడికి కొత్త. నా లారీని మరమ్మతు చేసుకుంటున్నాను. నా లారి నిండా పనస పళ్లు ఉన్నాయి. అయినా ఈ గేదెలకు తిరుగుళ్లు ఎక్కువ. తన స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూ ఉండి ఉంటుంది. అయినా, ఇప్పుడే చెప్పినట్టు, రేడియో వినే గేదె గురించి నాకు ఏమి తెలుస్తుంది? ఇవాళ వర్షం కురుస్తుందని అనుకుంటున్నాను. మీరు కూడా అనుకుంటున్నారా?"

జింసి ముందుకు సాగింది.



సైకిల్ మీద జింసి ఎరుమన్నూరు అంతా తిరిగింది. కానీ ఏమీ లాభం లేకపోయింది.

"క్షమించండి,
మేము ఏ గేదెలను
చూడలేదు."

"అర్ధరాత్రి మాయమయ్యిందా?
ఈ పాటికి ఏ సంతలోనో
అమ్ముడుపోయుంటుంది."

"ఏమో తనే
పారిపోవాలనుకుందేమో."

"సుందరి?
నా కూతురి పేరు
కూడా సుందరి!"

"ఒక గేదెకి ఇంకో గేదెకి
తేడా తెలియనప్పుడు
దానిని ఎలా పట్టుకుంటారు?"




దల్క్వార్ ఇక్కా కూడా సుందరిని చూడలేదు. కానీ, సుందరి గురించి
పోస్టర్‌ని తన టీ కొట్టు గోడ మీద జింసిని అంటించనిచ్చాడు.

జింసి అలిసిపోయింది.

బర్ర్ర్... బర్ర్ర్...
బర్ర్... స్క్వీక్...
బజ్జ్జ్!




అప్పుడు...




బ్రాంగ్!!

జింసికి ఒక ఉపాయం తట్టింది!



సుందరి ఉండే పశువుల కొట్టానికి
పరుగెత్తుకుంటూ వెళ్లింది.



సుందరి అక్కడ ఎలాగూ లేదు.
కానీ ఇంకొకటి కూడా అక్కడ లేదు.



జింసి, ఆ రాత్రి, కొన్ని విషయాలు సరిచూసుకోడానికి వెళ్లింది.
లారీ లోపలి చీకటిలో మిణుగురు పురుగులు కాకుండా ఇంకేవో మెరుస్తున్నాయి.










జింసికి సుందరి దొరికింది!



సుందరిని అపహరించిన దొంగ, షాజీ కుట్టప్పన్‌ని వెంటనే పోలీస్ స్టేషన్‌కి తీసుకుని వెళ్లారు. “ఈ విషయం ఎలా కనిపెట్టావు, జింసీ?” అడిగింది తెస్సమ్మ. “చాలా తేలికగా. రేడియో వినే గేదెను చూడలేదు అని షాజీ అన్నాడు. కానీ, సుందరి రేడియో వింటుందన్న విషయం అతనికి నేను చెప్పలేదు కదా. సుందరిని షాజీ దొంగలించి, పక్క ఊరులోని కసాయికి అమ్మేద్దామని అనుకున్నాడు. కానీ, అంతా అతను అనుకున్నట్టు జరగలేదు.”

సుందరిని కొట్టం లోనుండి బయటకి తీసుకుని వెళదామని షాజీ చాలా ప్రయత్నం చేశాడు. కానీ, సుందరి అస్సలు కదలలేదు.

అయితే కనీసం రేడియోని దొంగలిద్దామని అనుకున్నాడు.





కానీ, రేడియో లేకుండా ఉండలేని సుందరి అతని వెనక వెళ్లటంతో షాజీ చాలా సంతోషించాడు.



మరమ్మతులో ఉన్న లారీ దగ్గరకి షాజీ వెంట సుందరి వెళ్లింది.



తన ప్రియమైన సుందరి తిరిగి దక్కినందుకు తెస్సమ్మ చాలా ఆనందించింది!





“సుందరి నిజంగానే ఒక సుందరి అని ఒప్పుకోవాలి!” అన్నాడు ఇన్‌స్పెక్టర్ గోపి.



**సుందరి, ఇతర గేదెలు**

గేదెలు చాలా తెలివిగల పశువులు. అవి ఇతర గేదెలతో కలిసి ఉండడానికి ఇష్టపడతాయి. అవి తరచూ బురదలో పొర్లాడుతూ కనబడతాయి. తమ సున్నితమైన చర్మం ఎండకి కమలకుండా, పురుగులు కరవకుండా ఉండటం కోసం అవి ఇలా చేస్తాయి. వాటికి ఆరుబయట ఉండడం, గడ్డి మేయడం అంటే ఇష్టం. మంద్రమైన సంగీతం వినడమంటే వాటికి ఇష్టం అని పరిశోధనల ద్వారా తెలిసింది. వాటి మానసిక ఒత్తిడిని తగ్గించి, ప్రశాంతత చేకూర్చడంలో ఆ సంగీతం సహాయ పడుతుంది.

PRATHAM BOOKS storyweaver

This book was made possible by Pratham Books' StoryWeaver platform. Content under Creative Commons licenses can be downloaded, translated and can even be used to create new stories - provided you give appropriate credit, and indicate if changes were made. To know more about this, and the full terms of use and attribution, please visit the following link.

## Story Attribution:

This story: సుందరి కనబడటం లేదు is translated by Aruna Chandaraju . The © for this translation lies with Pratham Books, 2022. Some rights reserved. Released under CC BY 4.0 license. Based on Original story: 'Beauty Is Missing', by Priya Kuriyan . © Pratham Books , 2021. Some rights reserved. Released under CC BY 4.0 license.

## Other Credits:

'Sundari Kanabadatam ledu' has been published on StoryWeaver by Pratham Books. www.prathambooks.org.

## Images Attributions:

Cover page: Buffalo is missing poster, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 2: Old lady and goat are surprised, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 3: Police station and jeep surrounded by greenery, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 4: Old lady with a photo in hand looks at four inspectors laughing, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 5: Inspector holding red file looks angry, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 6: Inspector staring at bulletin board filled with posters, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 7: Old lady talking while inspector takes notes, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 8: Buffalo doing various activities while listening to music , by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 9: Inspector notes down the activities that the buffalo does, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 10: Inspector on cycle listening to a man wearing a lungi, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license.

Disclaimer: https://www.storyweaver.org.in/terms_and_conditions

Some rights reserved. This book is CC-BY-4.0 licensed. You can copy, modify, distribute and perform the work, even for commercial purposes, all without asking permission. For full terms of use and attribution, http://creativecommons.org/licenses/by/4.0/

PRATHAM BOOKS storyweaver

This book was made possible by Pratham Books' StoryWeaver platform. Content under Creative Commons licenses can be downloaded, translated and can even be used to create new stories - provided you give appropriate credit, and indicate if changes were made. To know more about this, and the full terms of use and attribution, please visit the following link.

## Images Attributions:

Page 11: Cow dung, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 12: Inspector talking to two women who are on their way back from a bath, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 13: Lush greenery and a lizard, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 14: Inspector stops in front of a truck, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 15: Man holding a hammer and repairing his truck, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 16: Map of the village with a mosque, church and other buildings, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 17: Inspector with cycle comes to a tea stall, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 18: Inspector is startled by the loud noise of the radio, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 19: Inspector holds up a photo in a shed, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 20: Inspector going to the truck at night with flashlight, by Priya Kuriyan © Priya Kuriyan, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 21: Fireflies and two pairs of eyes in the darkness, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 22: Inspector shining a torch in the dark, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license.

Disclaimer: https://www.storyweaver.org.in/terms_and_conditions

Some rights reserved. This book is CC-BY-4.0 licensed. You can copy, modify, distribute and perform the work, even for commercial purposes, all without asking permission. For full terms of use and attribution, http://creativecommons.org/licenses/by/4.0/

PRATHAM BOOKS
storyweaver

This book was made possible by Pratham Books' StoryWeaver platform. Content under Creative Commons licenses can be downloaded, translated and can even be used to create new stories - provided you give appropriate credit, and indicate if changes were made. To know more about this, and the full terms of use and attribution, please visit the following link.

Images Attributions:

Page 23: Buffalo and man startled in the light, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 24: Inspector talks to old woman while man is arrested, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 25: Man steals the radio and is followed by buffalo, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 26: Old woman petting buffalo, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 27: Inspectors looking at buffalo, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license. Page 28: Buffalo grazing while listening to music, by Priya Kuriyan © Pratham Books, 2021. Some rights reserved. Released under CC BY 4.0 license.

Disclaimer: https://www.storyweaver.org.in/terms_and_conditions

Some rights reserved. This book is CC-BY-4.0 licensed. You can copy, modify, distribute and perform the work, even for commercial purposes, all without asking permission. For full terms of use and attribution, http://creativecommons.org/licenses/by/4.0/

# సుందరి కనబడటం లేదు

(Telugu)

తెస్సమ్మ ప్రియమైన గేదె కనపడటం లేదు! దానికి ఏమయ్యిందో ఎవరికీ తెలియదు. కానీ ఆ విషయం కనుక్కోవాలని కానిస్టేబుల్ జింసీ పట్టుపట్టింది. ఊరంతా తిరిగి, అందరినీ అడిగింది, ఏమైనా ఆనవాళ్లు కనపడతాయేమో చూసింది. సుందరి గేదెను జింసీ కనుక్కోగలుగుతుందా? సంగీతం ఇష్టపడే ఈ గేదె చిక్కుముడిలో ఆట మొదలయ్యింది.

చదువు దశ 3: సొంతంగా చదవడం మొదలుపెట్టిన పిల్లలకు

PRATHAM BOOKS
storyweaver

Pratham Books goes digital to weave a whole new chapter in the realm of multilingual children's stories. Knitting together children, authors, illustrators and publishers. Folding in teachers, and translators. To create a rich fabric of openly licensed multilingual stories for the children of India  and the world. Our unique online platform, StoryWeaver, is a playground where children, parents, teachers and librarians can get creative. Come, start weaving today, and help us get a book in every child's hand!